## ఎన్నికల మ్యానిఫెస్టోపై విస్తృత ప్రచారం

- ఆయా గ్రామాల్లో సంక్షేమ పథకాలపై వివరిస్తున్న ప్రజాప్రతినిధులు
- కారుగుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థన



కొత్తకోట : ఈదులబాయితండాలో ప్రచారం చేస్తున్న ఆల మంజుల


కొత్తకోట, అక్టోబర్ 21 : సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఎన్నికల మ్యానిపెస్టోపై శనివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఈదులబాయితండా, కానాయపల్లితండా, సంకిరెడ్డిపల్లితండాలో గిరిజన మహిళలకు ఎన్నికల మ్యానిపెస్టోలో అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించింది తెలంగాణ ప్రభుత్వమని, మహిళలకు రూ.400లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మితోపాటు రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నేతలు, కౌన్సిలర్లు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంతమౌనిక, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ జయమ్మ, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, అయ్యన్న, రవీందర్‌రెడ్డి, తిరుపతయ్య, రామ్మోహన్‌రెడ్డి, ఖాజమైనొద్దీన్, రాములుయాదవ్, కొండారెడ్డి, బాలకృష్ణ, నిర్మాల, బీమా ప్రసన్న లక్ష్మి, బాబురెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, శ్రీనుజీ, నెహ్రూ పాల్గొన్నారు.

**దేవరకద్రలో..**



దేవరకద్ర: గ్రామాల్లో ప్రచారం చేస్తున్న నాయకులు

దేవరకద్ర, అక్టోబర్ 21 : బడుగు బలహీన వర్గాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ధ్యేయమని ఎంపీపీ రమాదేవి, మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి నియోజకవర్గంలో అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి పట్టం కట్టాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎ మ్మెల్యే ఆలను అధిక మెజార్టీతో మారోసారి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌యాదవ్, వెంకటేశ్, కొండశ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాములు, చాల్మారెడ్డి, రాము, యుగేంధర్‌రెడ్డి, నగేశ్, రాధాకృష్ణ, పురేందర్‌గౌడ్ ఉన్నారు.



భూత్పూర్ : గోప్లాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**భూత్పూర్‌లో..**

భూత్పూర్, అక్టోబర్ 21 : బీఆర్‌ఎస్ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. పార్టీని గెలిపించడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహగౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్ గౌడ్, సాయిలు, మాజీ సర్పంచులు నారాయణ గౌడ్, సత్యనారాయణ, నాయకులు సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, నర్సింహులు ఉన్నారు.



మదనాపురం : రామన్‌పాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**మదనాపురంలో..**

మదనాపురం, అక్టోబర్ 21 : దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి అండగా ఉంటామని మదనాపురం మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కురుమూర్తి అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆల దేవరకద్ర నియోజకవర్గంతోపాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నాడని, ఇలాంటి నాయకుడు దొరకడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నాడు. మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



దేవరకద్ర: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

మదనాపురం, అక్టోబర్ 21 : మండలంలోని ఆయా గ్రామాల్లో దుర్గామాత అమ్మవారి విగ్రహాలకు భక్తులు విశిష్ట పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం మండల కేంద్రంలోని పెద్దమ్మవారిశాలలో, చిన్నమ్మవారిశాలలో దుర్గాదేవీగా అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పంచాయతన రామలింగేశ్వర, వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గోపిస్వామి, రామబ్రహ్మం, ఆలయ కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్ శెట్టి, భాస్కర్, చక్రధర్, కృష్ణ, రాఘవేంద్ర, మల్లికార్జున్, శశికాంత్, ధీరజ్, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సరళాదేవి, నిర్మల, మంజుల, అనిత, జయప్రద, శ్రీలక్ష్మి, హరిత, మౌనిక, జ్యోతి, సరస్వతి, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

**కొత్తకోటలో..**

కొత్తకోట, అక్టోబర్ 21 : పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ మాతను శనివారం దుర్గాదేవిగా అలంకరించారు. భవానీ మాతను ఆర్థనారీశ్వరీగా అలంకరించారు. దత్తకోటిలింగేశ్వర ఆలయంలో జ్ఞానాంభికను దుర్గాదేవిగా అలంకరించారు. ఆయా ఆలయాల్లో భక్తులు కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రకాంత్, సురేశ్, శివ, విజయ్, చంద్రశేఖర్, శేఖరయ్య, మహేశ్వర్, బాలనారాయణ పాల్గొన్నారు.

**లలితాత్రిపుర సుందరీ దేవీగా..**

దేవరకద్ర, అక్టోబర్ 21 : మండల కేంద్రంలోని పోచమ్మ దేవస్థానం వద్ద దుర్గామాత భక్తులకు శనివారం లలితాత్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చారు. అలాగే మండల కేంద్రంలోని పోచమ్మ దేవస్థానం, కన్యకాపరమేశ్వరీ ఆలయంతోపాటు అంబేద్కర్ కాలనీ, చౌదర్‌పల్లి, గోపన్‌పల్లి, లక్ష్మీపల్లి, వెంకటయ్యపల్లి, చిన్నరాజమూర్ తదితర గ్రామాల్లో దుర్గాదేవీ అమ్మవారు శనివారం భక్తులకు సరస్వతీ మాత అలంకరణలో దర్శనమిచ్చారు.



మదనాపురం పెద్దమ్మవారి శాలలో పూజలో పాల్గొన్న భక్తులు

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు



అడ్డాకులలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి

మూసాపేట, అక్టోబర్ 21 : అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ శేఖర్‌రె డ్డి జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి ఆ ధ్వర్యంలో బీఆర్‌ఎస్ చేరారు. శనివారం అడ్డాకుల మండల కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామాల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేస్తు న్న అభివృద్ధిని చూసి, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఇతర పార్టీల నాయకులను విశేషంగా ఆకర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమ్‌ఆద్మీ పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నసీర్, మైనార్టీ నాయకుడు మస్తాన్ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జితేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు చంద్రమోహన్‌రెడ్డి, కోఆప్షన్ ఖాజగోరీ, ఎంపీటీసీ రంగన్నగౌడ్, పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

## అందరికీ అండగా బీఆర్‌ఎస్ పార్టీ

- జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 21 : బీఆర్‌ఎస్ పార్టీ అందరికీ అండగా ఉంటుందని అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన నాగమ్మ(60) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలిసి జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి నాగమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, బీఆర్‌ఎస్ యువజన కమిటీ మండలాధ్యక్షుడు బాలరాజు, టౌన్‌అధ్యక్షుడు మహేశ్ యాదవ్, మనోహర్, మేస్త్రీ దానియేలు, చంద్రకాంత్, రాజేందర్, సాయన్న, రమేశ్, ప్రశాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.